


# చావుమీద జీవితం

చుట్టూ పరికించి చూశాడు నరసింహులు. మందిరంలో సందడి లేదు. భజన ఆగిపోయి చాలా సేపయినట్టుంది. దూరంగా ఊరవతలినించి బ్యాండు శబ్దం వినిపిస్తున్నది. గ్యాసు లైట్ల వరుస కదలిపోవడం కనిపిస్తున్నది.

"ఎవుర్సిరా అది?" నరసింహులు ప్రశ్నించాడు.

"గొప్పోల్లే, గురూ! ఈయాల మన పంట పండి వట్టేతే." ఉత్సాహంతో అన్నాడు వీరిగాడు.

వీరిగాడి చేయి పుచ్చుకుని నరసింహులు లేచాడు. చెరువుకట్టమీదుగా నడుచుకుంటూ ఇద్దరూ ఊరి పొలిమేరలు చేరుకున్నారు. గంగానమ్మ గుడిముందు పాడుపడిన బావి గట్టుకు చేరగిలపడి కూర్చుని బీడీలు వెలిగించారు. ఫర్లాంగు దూరంలో శ్మశానంలో, గ్యాసులైట్ల వెలుతురులో మనుషులు కనిపిస్తున్నారు. బ్యాండు మేళం వినిపించడం ఆగిపోయింది.

"ఓరే, వీరిగా! ఇయ్యాల లచ్చి ఏటన్నదో తెలుసా?" ఎటో చూస్తూ అన్నాడు నరసింహులు.

"ఏటన్నది, గురూ!" ఆరిపోయిన బీడీ పారేస్తూ అన్నాడు వీరిగాడు.

"మనం చేసేది పాడుపనంటరా. 'ఏదీ ఒక బతుకేనా?' అని తుపుక్కున ఉమ్మేసిందిరా." కల్లో లచ్చిని మరిచిపోయి అసలు లచ్చిని గుర్తుచేసుకుంటూ అన్నాడు.

"దాని మొకం. దానికేం తెల్సు, గురూ. మొన్న ఆదేదో మీటింగులో సెప్పార్లే, మన పెబుత్వమే మనల్ని దోసుకుంటూ ఉన్నాదంట. పెద్ద పెద్ద పెబవులంతా సేరి పెజల డబ్బు దోసుకు తింటున్నారంట. మనం పీనుగుల్ని దోసుకుంటే తప్పేంటి, గురూ!" ఏదో తత్త్వం చెబుతున్నట్టుగా అంటున్నాడు వీరిగాడు.

శ్మశానంలో తతంగం పూర్తి అయినట్టుంది. గ్యాసు లైట్లు పైకి లేచాయి. చివరి ప్రయాణానికి సాగనంపడానికి వచ్చిన జనం కదిలిపోతున్నారు.

"వీరిగా, పార తీసుకోరా!" అన్నాడు నరసింహులు.


నూతిపక్కనే రాళ్ల గుట్టల సందున దాచిపెట్టిన గడ్డపార బయటికి తీశాడు వీరిగాడు.

పార పట్టుకుని వీరిగాడు, ఏదో ఆలోచిస్తూ నరసింహులు శ్మశానం వైపు నడుస్తున్నారు. అయిదు

# నిరాటంకమైన వంట కాల్‌గ్యాస్‌తో ఆరంభం-తక్షణం

చాలా ఎక్కువ మంది గృహిణులు నిరాటంకంగా వంట చేయుటకు కాల్‌గ్యాస్ వాడుతున్నారు. మీ రెందుకు వాడకూడదు ?
కాల్‌గ్యాస్ మీ వంటింట్లో వున్నదా, మీ వంటలో చిక్కులు మటుమాయం. ఎందుకంటే అది తక్షణం వెలుగుతుంది వెంటనే వేడెక్కుతుంది మరి వంటే సమయాన్ని తగ్గిస్తుంది. ఎంతో పరిశుభ్రం కూడా _ మసి వుండదు _ పొగ పట్టదు, అంట్లు తోముకొనే శ్రమ లేదు.






**కాల్‌గ్యాస్ సురక్షితమైనది...**
కాల్‌గ్యాస్ మీ వద్దకు జాగ్రత్తయిన స్టీల్ సిలిండర్లలో వస్తుంది.
మీ వంటింట్లోకి చేర్చబడుతుంది.
**ఇంటికి వచ్చియిచ్చు సర్వీసుగలదు,**
సోల్ డిస్ట్రిబ్యూటర్లు ఈస్ట్ కోస్ట్ గ్యాస్ కో, 48-9-5, కో-ఆపరేటివ్ కాలనీ, ద్వారకానగర్ విశాఖపట్నం-4, టెలిఫోను: 3516 కన్నెమరా ఎనెక్స్, మౌంట్ రోడ్, మద్రాస్-2 టెలిఫోను 83428,
ఏజెంట్లుగల స్థలాలు: మద్రాస్, కాకినాడ, విశాఖపట్నం, విజయవాడ, ఏలూరు, గుంటూరు, పాలకొల్లు రాజమండ్రి, నెల్లూరు, విజయనగరం, మచిలీపట్నం, సేలమ్, కాట్పాడి, ఒంగోలు, వరంగల్, పాండిచెరీ, కాంచిపురం, కర్నూలు, చిత్తూరు, తిరుపతి, బొబ్బిలి, పార్వతీపురం: రామచంద్రపురం, సోంపేట, బెహరంపూర్, నర్సారావుపేట, శ్రీకాకుళం, గూడూరు, మెదక్, ఖమ్మమ్, ఈరోడ్ భువనేశ్వర్, కటక్, పూరి

**కాల్‌టెక్స్ వారి ఉత్పత్తి**

C GAS G 9 TL


నిమిషాల్లో వల్లకాడు చేరుకున్నారు.

ఆ ఊరికీ, అయిదుమైళ్ల దూరంలో ఉన్న పక్క టౌనుకీ కలిపి అదొక్కటే శ్మశానం. ఊరికీ, టౌనుకీ సరిగ్గా మధ్యలో ఉంది. మనుషుల అలికిడికి పరిగెత్తి పోయిన నక్కల ఊళలు దూరాన్నుంచి వినిపిస్తున్నాయి. వెన్నెల క్రమంగా మాయమై వల్లకాటిలో చీకటి వ్యాపిస్తున్నది. హోరుమని వీచే చలిగాలికి చెట్లు దయ్యాల్లా తలలూపుతున్నాయి తల పైకెత్తి ఆకాశం కేసి చూశాడు వీరిగాడు దట్టంగా మబ్బులతో అలికినట్టుంది ఆకాశం.

"వాన పడేటట్టుంది. నే నీడ కాపలా ఉంటాగాని నువ్వెళ్లి తొందరగా పని ముగించుకురా" అని నరసింహులు చేతికి పార అందిచ్చాడు వీరిగాడు.

సమాధుల మధ్యగా నడుచుకుంటూ వెళ్లాడు నరసింహులు. అప్పుడే కప్పిపోయిన గోతి దగ్గిర మట్టి పచ్చి ఆరనేలేదు. సగం కాలి ఆరిపోయిన అగరువత్తుల వాసన అక్కడ ఇంకా వ్యాపించే ఉంది. జోరుగా వీచిన గాలికి మట్టిమీద పెట్టి పోయిన తమలపాకులు చెల్లాచెదురైనవి. గొయ్యి తవ్వడం ప్రారంభించాడు నరసింహులు. ఎప్పుడూ లేనిది పార ఎంతో బరువుగా ఉన్నట్టనిపించింది. వగరుస్తున్నాడు. అయిదడుగుల లోతు తవ్వి అలసటతో మెడమీది చెమటను తుడుచుకున్నాడు నరసింహులు. గోతిలోంచి మట్టి, పన్నీరు కలిసిన వింత వాసన ముక్కుపుటాలకు తగులుతూంది. సేద తీర్చుకుని తిరిగి తవ్వడం ప్రారంభించాడు. కాసేపటికి పారకేదో మెత్తగా తగిలింది పార పక్కన పెట్టి చేతులతో తడిమాడు పట్టుచీరె అంచులు గరగరమని తగిలాయి! అతి ప్రయాసతో ఆ భౌతిక దేహాన్ని గోతిలోంచి పైకి తీసి పక్కనే పోసిన మట్టి గుట్టమీద పడుకోబెట్టాడు నరసింహులు. తళుక్కున మెరిసింది ఆకాశం కంచి పట్టు చీరె అంచులు ధగధగ మెరిశాయి తన కష్టానికి ఫలితం దక్కిందన్న ఆశ మెరిసింది నరసింహులు కళ్లల్లో. ఈసారి ఫెళఫెళమని ఉరిమింది ఆకాశం. వేగంగా వీచిన గాలికి మృత దేహంమీది మట్టి అంతా చెదిరిపోయింది. ఆకాశం మెరుస్తూనే ఉంది ఆ వెలుగులో పచ్చని ప్రాణం లేని ఆ ముఖాన్ని చూశాడు నరసింహులు. ఎప్పుడో చూచిన ముఖం!

దూరంగా రోడ్డుమీద పోలీసు జీపు కనిపించింది వీరిగాడికి. శ్మశానం పక్కనే ఆగిన ఆ జీపులోంచి పోలీసులు దిగడం చూచిన వాడి గుండెలు వేగంగా కొట్టుకున్నాయి.

"గురూ! పోలీసులు, పారిపో!" వీరిగాడి అరుపులు గానీ, తన వెనక మట్టిలో పడుతున్న బూట్లశబ్దంగానీ వినిపించలేదు నరసింహులుకు.

ఇన్‌స్పెక్టర్ చేతిలోని టార్చిలైటు వెలుతురు మృతదేహం ముఖంమీద సూటిగా పడింది ఆ కొద్ది క్షణాల కాంతిలో పచ్చని మెడకింది పుట్టుమచ్చ నల్లగా మెరిసింది. గుండెల్లో ఎవరో గునపం దింపినట్టుగా "అమ్మా!" అని అరిచి మృత దేహంమీద పడి విలపించాడు నరసింహులు, గుప్పిటతో మట్టిని తీసి నెత్తిమీద పోసుకున్నాడు. జుట్టు పీక్కున్నాడు.

"దొంగవెధవ! నాటకమాడుతున్నాడు. అలా నిలబడి చూస్తారేం? తగిలించండి బేడీలు." ఇన్‌స్పెక్టరు గొంతు అధికారంతో ధ్వనించింది.

అతనికి తెలియదు అది నటన కాదని! ★